# సుందరి సుబ్రహ్మణ్యం

## నవ్వుల కథలు

మూడవ భాగము



సి.ఎన్. నాగేశ్వర రావు

సి.ఎల్. రాజకుమారి

## సుందరి సుబ్రహ్మణ్యం నవ్వుల కథలు *(మూడవ భాగం)*

**– సి.ఎన్.నాగేశ్వర రావు, సి.ఎల్.రాజకుమారి**

---


ప్రతులు : 1000

ప్రథమ ముద్రణ : జనవరి, 2018



© రచయిత



ఫోన్ : 9440309204/040-27753071

E-mail : cnnrao@yahoo.com



**వెల: ₹110/-**

డి.టి.పి: లక్ష్మి: 8125025023.

ముద్రణ: **నవచేతన ప్రింటింగ్ ప్రెస్,** హైదరాబాద్.

**ప్రతులకు:**

**సి.ఎల్. రాజకుమారి,**

2, భారతి ఎవెన్యూ, బోయినపల్లి, సికింద్రాబాదు – 500011. ఫోన్.040-27753071.

**నవచేతన పబ్లిషింగ్ హౌస్**

గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్) జి.ఎస్.ఐ. (పోస్ట్)

హైదరాబాద్ – 068. తెలంగాణ. ఫోన్స్: 24224453/54.

E-mail : navachethanaph@gmail.com

**నవచేతన బుక్ హౌస్** (అన్ని బ్రాంచీలు)

మరియు

**విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్**

చంద్రం బిల్డింగ్స్, సి.ఆర్.రోడ్, చుట్టుగుంట, విజయవాడ – 520004.

ఫోన్ : 0866 – 2430302

E-mail : visalaandhraphgodown @gmail.com

**విశాలాంధ్ర బుక్ హౌస్** (అన్ని బ్రాంచీలు)


---


**హెచ్చరిక:** ఈ పుస్తకంలో ఏ భాగాన్ని కూడా పూర్తిగా గానీ, కొంత గానీ కాపీరైట్ హోల్డరు & ప్రచురణ కర్తల నుండి ముందుగా రాతమూలకంగా అనుమతి పొందకుండా ఏ రూపంగా వాడుకున్నా కాపీరైట్ చట్టరీత్యా నేరం. **– ప్రచురణ కర్తలు.**

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | విద్యారంభం.......................................... | 1 |
| 2. | బ్రహ్మ ముహూర్తం.................................... | 9 |
| 3. | మరుపు ............................................. | 13 |
| 4. | దొరికిన వస్తువులు.................................... | 17 |
| 5. | పాత కాగితాలు........................................ | 22 |
| 6. | ట్యూషన్ టీచర్–1..................................... | 29 |
| 7. | ట్యూషన్ టీచర్–2..................................... | 39 |
| 8. | ట్యూషన్ టీచర్–3..................................... | 48 |
| 9. | ట్యూషన్ బంద్.......................................... | 59 |
| 10. | మార్కులు.............................................. | 61 |
| 11. | దేవుళ్లు ............................................... | 66 |
| 12. | తెలుగు నేర్పబడును.................................... | 69 |
| 13. | ఉద్యోగం.............................................. | 72 |
| 14. | న్యాయవాదం.......................................... | 77 |
| 15. | పార్టీ................................................... | 81 |
| 16. | గురు దక్షిణ.......................................... | 86 |
| 17. | పై చదువులు.......................................... | 91 |
| 18. | పద్యగానం............................................ | 97 |
| 19. | పురాణ పఠనం........................................ | 104 |
| 20. | ప్రవచనం.............................................. | 109 |
| 21. | పౌర సన్మానం......................................... | 121 |

# 1. విద్యారంభం

(చిన్నతాయారు, సుందరి, శ్రావ్య టి.వి. చూస్తూ వుంటారు. సుబ్రహ్మణ్యం ప్రవేశిస్తాడు)

సు : (చిన్నతాయారును ఉద్దేశించి) ఏం అమ్మా, 24 గంటలు టి.వి. చూడటమేనా?

చి : ఏం చెయ్యమంటావురా బాబూ? ఏదో ఉబుసు పోవాలి గదా అని చూస్తున్నాను.

సు : ఏమీ, టి.వి. చూడటం మాని ఏదైనా పనికి వచ్చే పని చేసుకోవచ్చు కదా.

చి : ఏం చెయ్యమంటావు?

సు : చక్కగా పుస్తకం తీసి చదువుకో. వినోదానికి వినోదం, వివేకానికి వివేకం.

చి : భలే చెప్పావులే.

సు : ఏం అలా అన్నావు?

చి : చదువే వస్తే చదువుకోనా! చదువు రాకేగా యీ తిప్పలు.

సు : చదువు రాకపోతే నేర్చుకో.

చి : ముసలిదాన్ని నేనేం నేర్చుకుంటాను?

సు : ఏమిటి! నువ్వు ముసలిదానివా!

చి : ఆ! కాదు. ఇప్పుడే ప్రాయంలోకి వస్తున్నాను. ఏమిటో మా అబ్బాయి! 75 ఏళ్లు నిండినా యింకా ముసలిదాన్ని కాదంటాడు.

సు : నీకో సంగతి తెలుసా.

చి : ఏమిటి?

# 2. బ్రహ్మ ముహూర్తం

(చిన్నతాయారు, చాప మీద కూర్చొని, అట్ట ఒత్తుకు పెట్టుకొని పేపరు మీద పెన్నుతో వ్రాసుకుంటూ వుంటుంది. శ్రావ్య కళ్లు నులుపుకుంటూ ప్రవేశిస్తుంది)

శ్రా : (చిన్నతాయారును కాస్సేపు తదేకంగా చూసి) ఏం చేస్తున్నావే నాన్నమ్మా.

చి : (తల ఎత్తకుండా) ఏం చేస్తున్నాను? వ్రాసుకుంటున్నాను.

శ్రా : (కోపంగా) అసలు నీ గురించి నువ్వు ఏమనుకుంటున్నావే?

చి : (తల ఎత్తి చూసి) ఏం, నేనేం అనుకుంటున్నాను?

శ్రా : మధ్య రాత్రి పూట లేచి లైటెందుకు వేస్తావే?

చి : మధ్య రాత్రి పూట నేనెప్పుడు వేసాను?

శ్రా : నిన్న రాత్రి నువ్వు లైటు వెయ్యలేదూ?

చి : రాత్రేమీ వెయ్యలేదు.

శ్రా : మరెప్పుడు వేసావు?

చి : ప్రొద్దుట వేసాను.

శ్రా : ప్రొద్దుటంటే ఎప్పుడు?

చి : తెల్లవారు జామున 3 గంటలకు.

శ్రా : (తెల్లబోయి) 3 గంటలకు తెల్లవారుజామా?

చి : అప్పుడే తెల్లవారుజాము ఆరంభం ఔతుంది.

శ్రా : నువ్వది తెల్లవారుజాము అనుకుంటున్నావేమోగాని, అది మంచి నిద్ర వచ్చే అర్ధరాత్రి.

చి : ఏమీ కాదు. పురాణాల్లో వున్నదాని ప్రకారం అది బ్రహ్మకాలం. అప్పుడే తెల్లవారటం మొదలౌతుంది.

# 3. మరుపు

(చిన్నతాయారు చాపమీద కూర్చొని పెన్నుతో వ్రాసుకుంటూ వుంటుంది. సుబ్రహ్మణ్యం ప్రవేశిస్తాడు)

సు : (చిన్నతాయారుని అభినందిస్తూ) వెరీ గుడ్ అమ్మా! చదువు ఎలా చదవాలో చదివి చూపిస్తున్నావు. నిన్ను చూసి నేను నిజంగా గర్వ పడుతున్నాను.

చి : (తలపైకెత్తి చూసి) ఆ! ఏం చదువో నాయనా! నాదీ ఒక చదువేనా? ఏదో వానా కాలం చదువు.

సు : నిజంగా నువ్వు చాలా బాగా చదువుతున్నావమ్మా. నువ్వు యిలాగే కొద్దిరోజులు చదివావంటే రామాయణ మహాభారతాలు చదవగలిగే స్థితికి ఎదగ్గలవు.

చి : అంతలేసి చదువులు నేను చదవగలనా నాయనా!

సు : నీకెందుకమ్మా, ఆ దిగులు. నేన్నీచేత చదివిస్తాను కద.

(శ్రావ్య, సుందరి ప్రవేశిస్తారు)

శ్రా : ఔనే నాన్నమ్మా! చాపమీద చతికిల పడ్డావు. వాకింగుకు వెళతానన్నావు, వెళ్ళలేదా?

చి : ఎందుకు వెళ్ళలేదు. మన నాలుగు కాలనీల చుట్టూ రెండు మార్లు తిరిగి వచ్చాను.

శ్రా : (ఆశ్చర్యంగా) ఎలా వెళ్లి వచ్చావే?

చి : ఎలా వెళ్లి రావటం ఏమిటి? గబగబా నడుచుకుంటూ వెళ్లి వచ్చేసాను?

# 4. దొరికిన వస్తువులు

(సుందరి, శ్రావ్య హాల్లో కూర్చొని మాట్లాడుకుంటూ వుంటారు. ఇంతలో లోపలి నుండి గట్టిగా వినబడుతుంది, 'సుందరీ, సుందరీ')

సుం : (గట్టిగా పలుకుతూ) ఆ! ఆ! చెప్పండి ఏం కావాలి?

శ్రా : ఏమే అమ్మా! మీ ఆయన నిండుగా నీ పేరు పెట్టి పిలుస్తున్నారు?

సుం : అందుకే నాకు భయంగా వుంది.

శ్రా : అదేం?

సుం : నా సొంతపేరు పెట్టి పిలిచారంటే ఏదో కనబడలేదు అని, నామీద విరుచుకుపడటానికే.

శ్రా : అదేమిటి, అదేం లెక్క?

సుం : ముప్పై ఏళ్ల అనుభవం.

సు : (రుసరుసలాడుతూ ప్రవేశించి) పిలిస్తే రావెందుకే?

సుం : ఆ, వస్తూనే వున్నానా, ఇంతలో మీరే వచ్చేసారు.

సు : అసలెన్నిమార్లు చెప్పానే, నా పెన్సిలు రబ్బరు తీయవద్దని.

సుం : అయ్యో! వాటిని నేను ముట్టను కూడా ముట్టలేదండి.

సు : మరేమైపోయుంటాయబ్బా!

శ్రా : చూడండి నాన్నగారూ.

సు : ఆ! చెప్పండమ్మాయిగారు.

శ్రా : ఇక మీదట మీ పెన్సిలు, రబ్బరు, పేపరు, పెన్ను ఏది కనిపించక పోయినా మా అమ్మను అడగవద్దు.

# 5. పాత కాగితాలు

(ట్రంకు పెట్టె ముందు కూర్చొని, పెట్టె తెరిచి, అందులో వున్న కాగితాల కట్టలు, పెన్నులు ఒక్కొక్కటీ పరీక్షగా చూస్తూ వుంటుంది చిన్నతాయారు. అప్పుడే శ్రావ్య ప్రవేశిస్తుంది.)

శ్రా : ఏమిటే నాన్నమ్మా! ట్రంకు పెట్టె ముందు కూర్చొని ఏం చేస్తున్నావే?

చి : కాగితాలు, కలాలు చూసుకుంటున్నాను.

శ్రా : ఎందుకు?

చి : నాకో మంచి కాగితం, కలం కావాలి.

శ్రా : నీ దగ్గర వున్నాయిగా!

చి : నా కలం వ్రాయటం లేదు. నా దగ్గరున్న కాగితం వ్రాస్తే చిరిగి పోతుంది.

శ్రా : ఆ ట్రంకు పెట్టెలో మంచి కలాలు కాగితాలు వున్నాయా?

చి : ఉన్నాయేమోనని దేవులాడుతున్నాను.

శ్రా : నువ్వు చాలా అమాయకపురాలివే నాన్నమ్మా.

చి : ఎందుకు అలా అన్నావు?

శ్రా : ఆ కాగితాలు, కలాలు మీ అబ్బాయిగారు యిచ్చినవేనా?

చి : ఔను.

శ్రా : అందులో ఒక్క పెన్నూ రాయదు, ఒక్క పేపరూ పనికిరాదు.

చి : అది నీకెలా తెలుసు?

శ్రా : అవన్నీ ఒకప్పుడు నాకంటగట్టాలని మీ అబ్బాయి గారు ప్రయత్నించారు. ఈ చెత్త నాకెందుకు అని నేను తీసుకోకపోతే నీకిచ్చుకున్నారు.

# 6. ట్యూషన్ టీచర్ - 1

(ట్రింగ్, ట్రింగ్ టెలిఫోన్ మోగుతుంది. సుందరి పరుగున వెళ్ళి రిసీవర్ ఎత్తుతుంది.)

సుం : హలో! ఎవరండి! ఆ! ఔనండి. ఇది సుబ్రహ్మణ్యంగారి యిల్లే. ఆయనతో మాట్లాడతారా? ఆయన యింట్లో లేరండి. మిమ్మల్ని యింటికి రమ్మన్నారా? ఆయన బైటకు వెళ్లారు. బహుశా వచ్చేస్తారేమో. వచ్చి వెయిట్ చేస్తానంటే రండి. అడ్రసు తెలుసుకదా. ఐతే రండి. (రిసీవర్ పెట్టేసి వెనక్కు తిరుగుతుంది)

సు : (అప్పుడే ప్రవేశిస్తూ) ఎవరిది ఫోను?

సుం : ఎవరో ముకుందం మాష్టారుగారట.

సు : ఏమైనా చెప్పారా?

సుం : మీ గురించి అడిగారు. లేరని చెబితే 'మీరు యింటికి రమ్మన్నారు, వస్తున్నాను' అని అన్నారు.

సు : ఎప్పుడట?

సుం : ఇప్పుడే.

సు : సరే ఐతే. వెళ్లి చాయ్ పట్రా. (సోఫాలో కూర్చుంటాడు) (సుందరి నిష్క్రమిస్తుంది. కాలింగు బెల్ మోగుతుంది)

సు : (గుమ్మం కేసి చూస్తూ) కమిన్. (ఒక వృద్ధ వయస్కుడు ప్రవేశించి, సుబ్రహ్మణ్యాన్ని చూసి, నమస్కరించి నా పేరు 'ముకుందం' అని పరిచయం చేసుకుంటాడు)

సు : (లేచి నిలబడి ముకుందాన్ని సాదరంగా ఆహ్వానిస్తూ) కూర్చోండి.

ము : (కూర్చుంటూ) థాంక్యూ సార్.

# 7. ట్యూషన్ టీచర్ - 2

(చిన్న తాయారు హాల్లో ఒంటరిగా కూర్చొని చందమామ తిరగేస్తూ వుంటుంది. సుబ్రహ్మణ్యం ప్రవేశిస్తాడు.)

సు : ట్యూషను మాస్టారు యింకా రాలేదా?

చి : ఆయన కోసమే ఎదురు చూస్తున్నాను.

సు : ఎప్పుడు వస్తానన్నారు?

చి : తెలియదు.

సు : నిన్న చెప్పలేదా?

చి : చెప్పారు.

సు : ఏం చెప్పారు?

చి : 'ఇప్పుడే వస్తాను' అని నిన్ననగా వెళ్లారు. ఇంత వరకు రాలేదు.

సు : ఆయన్నేమైనా భయపెట్టావా?

చి : లేదు.

సు : నేన్నమ్మను.

చి : నీ పెళ్ళాన్నడుగు.

సు : అదీ నీలాంటిదే. ఎలక్కి పిల్లి సాక్ష్యం.

చి : ఇష్టం వుంటే నమ్ము, లేకపోతే మాను.

సు : ఉండు. మాష్టరు గారికి ఫోన్ చేస్తాను. (మాష్టరు గారికి ఫోన్ కలుపుతాడు. ఫోన్ ఎవరూ ఎత్తరు.) ఏమయ్యింది! మాష్టరు గారి యింట్లో ఫోన్ మోగుతుంది గాని ఎవరూ ఎత్తటం లేదు. ఇలా కాదు. హెూం ట్యూషన్ సెంటరుకే ఫోన్ చేస్తాను. (ఫోన్ చేసి) హలో, హెూం ట్యూషన్ సెంటరా! నేను సుబ్రహ్మణ్యాన్ని మాట్లాడు

# 8. ట్యూషన్ టీచర్ - 3

(సుబ్రహ్మణ్యం ఆఫీసు నుండి వస్తాడు. సుందరి మంచినీళ్లు తెచ్చి యిస్తుంది. నీళ్లు తాగి క్రింద చాపమీద కూర్చొని చదువుకుంటున్న తల్లిని చూసి పలకరిస్తాడు.)

సు : చదువుకుంటున్నావా అమ్మా!

చి : ఔనయ్యా.

సు : ఈరోజు ఆఫీసునుండి తిరిగి వస్తూ మార్కెట్‌కు వెళితే అక్కడ మీ ముకుందం మాష్టారుగారు కనిపించారు.

చి : ఆయన ఊర్లోనే వున్నారా!

సు : ఉన్నారు కాబట్టే కనిపించారు.

చి : ఆయన కనిపించటం లేదూ అంటే ఒక వేళ హైదరాబాద్ వదిలి వాళ్ల సొంత ఊరికి వెళ్లిపోయారేమో అనుకున్నాను.

సు : నేనూ అలానే అనుకున్నాను గాని కనిపించారు.

చి : కనిపించి మాట్లాడారా!

సు : ముందు నన్ను చూసీ, చూడనట్లుగా ముఖం తిప్పుకొని ప్రక్కకు వెళ్లిపోబోయారు. నేనే ఆయన వెనుకగా వెళ్లి పలకరిస్తే పలకరించారు.

చి : ఏమన్నారు?

సు : మీ అమ్మగారు బాగున్నారా అని అడిగారు.

చి : అడిగారా!

సు : ఔను, అడిగారు.

చి : ట్యూషను ఎందుకు మానేసారట?

# 9. ట్యూషన్ బంద్

(చిన్నతాయారు చేతిలో పుస్తకం పట్టుకొని, కుర్చీలో కూర్చొని, కునుకు పాట్లు పడుతూ వుంటుంది. సుబ్రహ్మణ్యం ప్రవేశిస్తాడు.)

సు : (చిన్నతాయారును చూసి) ఏమో! అమ్మగారు కుర్చీలో కూర్చొని కునుకుపాట్లు పడుతున్నారు. ట్యూషన్ టీచర్ యింకా రాలేదా?

చి : (కళ్లు తెరిచి, తేరిపార చూసి) నిన్న కూడా రాలేదు.

సు : నిన్న కూడా రాలేదా? మరి నాకెందుకు చెప్పలేదు?

చి : నువ్వడగలేదు. నేను చెప్పలేదు.

సు : అతి తెలివిగా మాట్లాడకు. చదువు కావలసింది నీకా, నాకా?

చి : నాకు చదువు కావల్సింది నీకు, నాకు కాదు.

సు : ఛ! ప్రొద్దుటే నీతో నాకు వాదులాటేమిటి. ఉండు. ఆ ట్యూషను టీచరుకే ఫోన్ చేస్తాను. (ఫోన్ చేస్తాడు. ఫోన్ ఎవరూ ఎత్తరు. కోపంగా) ఇప్పటికి ముగ్గురు టీచర్లు వచ్చారు. ముగ్గుర్లో ఏ ఒక్కరూ రెండవ రోజు వచ్చిన పాపాన పోలేదు. ఐనా, యీ ట్యూషను టీచర్లతో నాకేం పని. ఆ హెూం ట్యూషన్ సెంటరు వాళ్ళనే గట్టిగా క్లాసు పీకుతాను. (హెూం ట్యూషన్ సెంటరుకు ఫోన్ చేస్తాడు. వాళ్లు ఫోన్ లిఫ్ట్ చెయ్యరు). ఏమయ్యిందబ్బా! ఈ ట్యూషను సెంటరు వాళ్లు కూడా ఫోనెత్తటంలేదు.

శ్రా : (ప్రవేశించి) ఏం నాన్నగారు ఏమిటి అంటున్నారు?

సు : ఏమీలేదమ్మా. 15 రోజుల్లో 3 ట్యూషన్ టీచర్లు మానేసారు. ఫోన్‌చేసి గట్టిగా కడిగేద్దాం అంటే ట్యూషన్ సెంటరు వాళ్లు కూడా ఫోన్ తియ్యటం లేదమ్మా.

# 11. దేవుళ్లు

(శ్రావ్య కళ్లు నలుపుకుంటూ గదిలో నుండి బైటకు వచ్చి హాల్లో సోఫాలో కూర్చొని టీపాయ్‌మీద కాగితం పెట్టి రాసుకుంటున్న చిన్నతాయారును చూస్తుంది)

శ్రా : (దగ్గరకు వెళ్ళి) ఏం చేస్తున్నావు నాన్నమ్మా?

చి : రాసుకుంటున్నాను.

శ్రా : పక్కనున్న కాగితం కట్టలేమిటి.

చి : నేను రాసుకున్న కాగితాలు.

శ్రా : ఏవీ వాటినొక మారు చూపించు.

చి : అవి నీకెందుకు?

శ్రా : చూపించు, చూస్తాను, ఏం రాస్తున్నావో.

చి : మీ నాన్న అజమాయిషీ ఐపోయింది. ఇంక నువ్వు మొదలెట్టావా!

శ్రా : అట్టే మాట్లాడక ముందు చూపించు.

చి : చూపించను.

శ్రా : ఎందుకు చూపించవు?

చి : అవి ఒక్క నాకోడలుకు మాత్రమే చూపిస్తాను.

శ్రా : ఆమె ప్రత్యేకత ఏమిటి?

చి : ఆమె నాకు చదువు  చెబుతుంది కాబట్టి.

శ్రా : (స్వరం మార్చి అనునయంగా) ప్లీజే నాన్నమ్మ. ఒక్కమారు చూపించే.

చి : ఐతే చూసుకో.

(చిన్నతాయారు  రాసిన కాగితాల దొంతరను శ్రావ్యకు యిస్తుంది. శ్రావ్య ఆ కాగితాలు చేతిలోకి తీసుకొని ఒక్కొక్క కాగితం పరీక్షగా చూస్తుంది).

# 14. న్యాయవాదం

(చిన్నతాయారు పుస్తక పఠనం చేస్తూ వుంటుంది. సుబ్రహ్మణ్యం ప్రవేశిస్తాడు)

సు : ఏమే అమ్మా!

చి : (తల పైకెత్తి) చెప్పు నాయనా.

సు : అమ్మ గొప్పా, గురువు గొప్పా?

చి : ఆ సందేహం నీకెందుకు వచ్చింది?

సు : నువ్వు చెప్పుదూ!

చి : అమ్మ, గురువు ఇద్దరూ గొప్పే.

సు : ఇద్దర్లో ఎవరు గొప్ప?

చి : అమ్మే గొప్ప.

సు : కాదు గురువే గొప్ప.

చి : సరే గురువే గొప్ప.

సు : ఒప్పుకుంటున్నావు కదా!

చి : ఔను ఒప్పుకుంటున్నాను. ఇంతకూ యీ చర్చదేనికి?

సు : ఉంది కాబట్టే చర్చిస్తున్నాను.

చి : ఎందుకో చెప్పు.

సు : నేను గురువును కదా. నాకేమైనా గౌరవం యిస్తున్నావా?

చి : నిన్నెలా గౌరవించాలి?

సు : ఒక గురువుగా గౌరవించు.

చి : ఐతే నన్ను కూడా నువ్వు గౌరవించాలి.

సు : ఎందుకు?

చి : నేను నీకు ఆది గురువును కాబట్టి

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Sundari+Subrahmanyam+Navvula+Kathalu+Mudava+Bhagamu**

* * *